# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం

## తుఫాను వల్ల అధిక వర్షాలకు వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు

### వరి

రాష్ట్రం లో 2023 డిసెంబర్ 3-6 నుంచి మిచాంగ్ తుఫాను హెచ్చరికల నేపధ్యంలో, ఈదురు గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కావున రాష్ట్ర వరి రైతాంగం దిగువన ఉదహరించిన జాగ్రత్తలు చేపట్టి పంట నష్టాన్ని నివారించుకొవలసినదిగా మనవి.

- కోతకి సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదు.
- కోసిన పూర్తిగా ఆరని పనలను తుఫాను వాతావరణ నేపధ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చు.
- కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి.
- కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. నూర్చిన ధాన్యం 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజ మొలకెత్తకుండా, చెడిపోకుండా నివారించుకోవచ్చు. ఎండ కాసిన తరువాత ధాన్యాన్ని ఎండబోసి, తూర్పార బట్టి నిలవ చేసుకోవాలి.
- రంగు మారి, తడిచిన ధాన్యం పచ్చి బియ్యం కంటే ఉప్పుడు బియ్యం గా అమ్ముకోవడం వల్ల నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చు.
- పిగులు పొట్ట మరియు పూత దశ లో పైరు 1 నుండి 2 రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే కంకి పూర్తిగా బయటకు రాకపోవడం, పుష్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు మరియు రంగు మారిన గింజలు ఏర్పడతాయి. గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం + మాంకోజెబ్ లేదా 1 మి.లీ ప్రోపికొనజోల్ మందును పిచికారి చేయాలి.

- పాలు పోసుకునే దశ : ఈ దశలో 2 నుండి 3 రోజులకన్నా ఎక్కువగా పంట నీట మునిగితే పిండి పదార్థాలు గింజలలో చేరక గింజ బరువు తగ్గి రంగు మారి, తద్వారా దిగుబడి మరియు నాణ్యత తగ్గుతాయి. గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం + మాంకోజెబ్ లేదా 1 మీ.లీ ప్రోపికొనజోల్ మందును పిచికారి చేయాలి.
- గింజ గట్టిపడే దశ నుండి కోత దశ చేను పడిపోకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా ఉంటుంది. నిద్రావస్థ లేనటువంటి బి.పి.టి 5204 వంటి రకాలు నీటమునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది. నిద్రావస్థ ఉన్న రకాలలో కూడా చేను పడిపోయి వారం రోజులకన్నా ఎక్కువగా నీట మునిగినట్లైతే గింజలలో నిద్రావస్థ తొలిగి చేనుపైనే మొలకవచ్చే అవకాశం ఉన్నది. దీని నివారణకు 5% ఉప్పు ద్రావణాన్ని చేనుపై పిచికారీ చేయాలి.
- గింజ తోడుకునే లేదా గట్టిపడే దశలో వెన్ను యొక్క బరువువల్ల మొక్కలు కొద్దిపాటి గాలి, వర్షాలకే కణుపుల వద్ద విరిగి నేలకి వరుగుతాయి. ఈ విధంగా పడిపోవడం వల్ల పిండి పదార్థం గింజలకు సరిగా చేరక గింజ బరువు తగ్గడం లేదా తాలు గింజలు ఏర్పడటం జరిగి, తద్వారా దిగుబడి తగ్గే అవకాశం ఉన్నది. దీనితోపాటూ పడిపోయిన చేల నుండి వచ్చే ధాన్యం రంగు మారి, మిల్లింగ్ సమయంలో విరిగిపోయి, బియ్యంపై మచ్చ వచ్చే అవకాశం ఉన్నది. పడిపోయిన చేలలో యంత్రాలతో కోత కోయడానికి ఎక్కువ సమయం పట్టడం వల్ల కోతఖర్చు కూడా పెరిగిపోతుంది. నష్ట నివారణకు. పడిపోయిన చేలలో వీలైనంత తొందరగా దుబ్బులను లేపి నిలబెట్టి కట్టలుగా కట్టే చర్యలు చేపట్టాలి.
- దాళ్వా నారు మడి దశలో ఉన్న వరి పంట, విత్తనం చల్లిన 2–3 రోజుల వయసులో ఉన్నప్పుడు, మూడు రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనం కోర గాలిపోసుకొని ఎటువంటి నష్టం జరగదు. అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బతింటే తిరిగి విత్తనం చల్లుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.
- విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలాచేయాలి. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత, 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్తఆకు వచ్చి ఊడ్పులకు అందుతుంది.

- అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కు కున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం + మాంకోజెబ్ కలిసిన మిశ్రమమందు గానీ కలిపి పిచికారి చేయాలి.
- పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా + 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగుళ్ళు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలి.
- పొలంలో నుల్చున్న నీరు మురుగు కాలువల ద్వారా బయటకు వెళ్ళేటట్లు బాటలు ఏర్పాటు చేసుకోవాలి.

**<u>ప్రత్తి</u>**

- వర్షాలు తగ్గగానే, వీలైనంత త్వరగా, మురుగు నీరు తొలగించి అంతరకృషి చేసి, నేల ఆరునట్లు చేయాలి.
- అధిక తేమ వలన మొక్కలు భూమినుండి పోషకాలను గ్రహించే స్థితిలో వుండవు. అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎర్రబడటం, వడలటం, ఎండిపోవడం జరుగుతుంది.
- దీని నివారణకు 2% (20 గ్రా) యూరియా లేదా 2% (20 గ్రా) పొటాషియం నైట్రేట్‌ను 1% (10 గ్రా) మెగ్నీషియం సల్ఫేట్‌తో లీటరు నీటికి కలిపి 5–7 రోజుల వ్యవధితో రెండు మూడు సార్లు పిచికారీ చేయాలి.
- పిచికారీ ఎండ వున్న సమయంలో మాత్రమే చేయాలి. చల్లగానున్న సమయంలో పిచికారీ చేసినట్లయితే, నీటిముంపునకు గురైన మొక్కలు పోషకాలను సమర్ధవంతంగా తీసుకోనలేవు.
- రెండు శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారీ చేయటం ద్వారా పొటాషియం మరియు నత్రజని లోపాలను సవరించవచ్చు.
- గాలిలో తేమ ఎక్కువగా వుండటం వలన పురుగులు మరియు తెగుళ్ళ వ్యాప్తి చెందటానికి అవకాశం వుంది, కాబట్టి తగు జాగ్రత్తలు వహించాలి.
- కాబట్టి ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 3గ్రా మాంకోజెబ్ లేక కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలి. తెగులు సోకిన పొలంలో లీటరు నీటికి 1 మి.లీ ప్రొపికొనజోల్ లేక కాప్టాను + 1గ్రా హెక్సాకొనజోల్ కలిపి 15 రోజుల వ్యవధిలో చల్లుకోవాలి.
- ప్రత్తిలో కాయకుళ్ళు నివారణకు లీటరు నీటికి 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.
- పొటాషియం నైట్రేట్‌ను ఏ పురుగు మందు/ తెగులు మందులోనైనా కలిపి పిచికారి చేసుకోవచ్చును.
- ప్రత్తి పంటను ఎటువంటి పరిస్థితులలో కూడా 150 – 160 రోజుల తర్వాత పొడిగించరాదు. ప్రత్తి మోళ్ళను షెడ్డరుతో భూమిలో కలియ దున్నుకోవాలి.

**వేరు శనగ**

- రాష్ట్రం లో 2023 డిసెంబర్ 3-6 నుంచి మిచాంగ్ తుఫాను హెచ్చరికల నేపధ్యంలో ,ఈదురు గాలులు కూడిన భారి వర్షాలు కురిసే అవకాశం వుంది. కావున రాష్ట్ర వేరుశనగ రైతాంగము ఉదహరించిన జాగ్రత్తలు చేపట్టి పంట నష్టాన్ని నివారించుకోవల్సిందిగా మనవి.
- కోతకి సిద్ధంగా వున్న వేరుశనగ పంటను వర్షాలకు ముందు పీక రాదు.
- పీకిన పూర్తిగా ఆరని పంటను తుఫాను వాతావరణ నేపద్యములో కుప్పలు వేసేటప్పుడు చెట్ల పై టార్పాలిన్ పట్టాలు కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చు .

- కల్లాలు మీద ఉన్న కాయలు వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. నూర్చిన
- రంగు మారి,తడిచిన పచ్చి కాయలు గా అమ్ముకోవటం వలన నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చు.

- గింజ గట్టి పడే దశ నుండి కోత దశ పంట పాడవకుండా వుండి ,నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా వుంటుంది. నిద్రావస్థ లేనటువంటి రకాలు నీట మునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది.

- వర్షాకాల పంట దశలో ఉన్న వేరుశనగ పంట ,విత్తన వేసిన 2-3 రోజుల వయసులో ఉన్నప్పుడు , మూడు రోజులు కన్నా ఎక్కువుగా నీట మునిగితే మొలక శాతం తగ్గుతుంది. ఈ దశలో వీల అంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసి వేయటం వల్ల విత్తనం కు ఎటువంటి నష్టం జరగదు .అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బ తింటే విత్తనం వేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది .

- పొలము లో నిలిచి వున్నా నీరు మురుగు కాలువల ద్వారా బయటకు వెళ్ళేటట్లు బోదెలు ఏర్పాటు చేసుకోవాలి .

**పప్పు శనగ**

**• ప్రభావిత పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి.**

**• ఇనుము లోపాన్ని సరిచేయడానికి మరియు సమర్థవంతంగా కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ @5.0 గ్రా + సిట్రిక్ యాసిడ్ @0.5 గ్రా మరియు యూరియా @20 గ్రా లీటరు నీటికి పిచికారీ చేయాలి.**

**• ఒక వారం తర్వాత, 1% 19:19:19 లేదా KNO3ని పిచికారీ చేయాలి**

**• వేరుకుళ్లు తెగులు మరియు ఆకు మచ్చ తెగులుకు హెక్సాకోనజోల్ 2 మి.లీ లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.**

**కంది**

**• ప్రభావిత పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి.**

**• 1% 19:19:19 లేదా KNO3ని పిచికారీ చేయాలి**

**• మరుకా కాయ తొలుచు పురుగు నివారణకు వర్షం ఆగిన వారం తర్వాత క్లోరిపైరిఫాస్ @2.5 మి.లీ/లీ లేదా నోవాల్యూరాన్ @1 మి.లీ/లీ నీటికి పిచికారీ చేయాలి.**

**మినుము మరియు పెసర**

• ప్రభావిత పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి.

• ఇనుము లోపాన్ని సరిచేయడానికి మరియు సమర్థవంతంగా కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ @5.0 గ్రా + సిట్రిక్ యాసిడ్ @0.5 గ్రా మరియు యూరియా @20 గ్రా లీటరుకు పిచికారీ చేయాలి.

• ఒక వారం తర్వాత, 1% 19:19:19 లేదా KNO3ని పిచికారీ చేయాలి.

• వేరుకుళ్లు తెగులు మరియు ఆకు మచ్చ తెగుళ్లను నివారించడానికి హెక్సాకోనజోల్ 2 మి.లీ లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

• మరుకా కాయ తొలుచు పురుగు నివారణకు వర్షం వెలిసిన వారం తర్వాత క్లోరిపైరిఫాస్ @2.5 మి.లీ/లీ లేదా నోవాల్యూరాన్ @1 మి.లీ/లీ నీటికి పిచికారీ చేయాలి.

## చిరు ధాన్యాలు

- అకాల వర్షాలలో చిరుధాన్య పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు
- ముతక ధాన్య పంటలలో ముఖ్యంగా జొన్న లేక సజ్జ లేక చిరుధాన్యాలలో వర్షము నీరుగాని లేక మురుగునీరు గాని నిలిచిన చోట వీలైనంత తొందరగా పొలంలో నుండి తీసివేసే ఏర్పాటు చేసుకోవాలి.
- జొన్న పంట పూత మరియు గింజ ఏర్పడే దశలో ఉన్నప్పుడు బూజు తెగులు రాకుండా నివారణ అరికట్టుట కొరకు ప్రొపికోనజోలు అనే శిలీంధ్ర నాశక మందును 0.5 ml/ లీటర్ నీటికి చొప్పున కలుపుకుని కంకులపై రెండుసార్లు వారం వ్యవధిలో పిచ్చికారి చేసుకొని నివారించుకొనవచ్చును.
- జొన్న కోసి పొలాలపై ఉంచినప్పుడు 2% ఉప్పు ద్రావణాన్ని (20 గ్రాములు / లీటర్ ) వంతున కలుపుకొని కోసిన పంట కంకులపై వెదజల్లడం/పిచికారి చేయడం ద్వారా బూజు మరియు కంకి పై గింజలు మొలక రాకుండా నివారించుకోవడానికి అవకాశం ఉన్నది.
- పంట పొలం పైన వాలిపోయినప్పుడు, మొక్కలను పైకి జరిపి గుంపుగా నిలబెట్టుకొని కాపాడుకోవలెను.
- పంట కోతకు వచ్చినప్పుడు ఆలస్యం లేకుండా పంట కోత చేయవలెను.
- రాగి మరియు కొర్ర పంటలో అగ్గి తెగులును నివారించేందుకు కార్బెండిజం ఒక గ్రాము /లీటర్ నీటికి లేక ట్రై సైక్లోజోల్ 0.5 గ్రాము /లీటర్ నీటికి వంతున కలుపుకొని మొక్క బాగా తడిసే విధంగా పిచికారి చేసుకోవడం ద్వారా అరికట్టవచ్చును.

**మొక్కజొన్న :**

**పెరుగుదల దశలో ఉన్న పైరుపై వర్షాలు ఎక్కువైనప్పుడు...**

- పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలి.
- ఎకరానికి 50 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ ఎరువులు పై పాటుగా వేయాలి .
- కాండం తొలుచు పురుగు మరియు ఆకు ఎండు తెగులు ఉధతి ఎక్కువ రావడానికి అవకాశం ఉంది.
- ఉధృతి ఎక్కువైనట్లైతే నివారణకు ఎకరానికి 400 మి లీ. ప్రొఫెనొఫాస్ మరియు ప్రొపికొనజోల్.200 మి .లీ .200 లీనీటికి . .కలిపి బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి
- వర్షాలు తగ్గిన 3-4 రోజుల తరువాత వరసల మధ్య భాగాన్ని గుంటకతో గాని గొర్రు ద్వారా గాని సేద్యం చేయాలి.


**కోత దశలో ఉన్న పైరు లో తీసుకోవలసిన జాగ్రత్తలు :**

- వెంటనే కోత చేపట్టాలి.
- తడిసిన కండెలను గచ్చు పై పలుచగా పేర్చి ఎండలో బాగా ఆరబెట్టి సాధ్యమైనంత త్వరగా నూర్పిడి చేపట్టాలి.

- కోత దశకు చేరువలో ఉన్న పంట నేలకు ఒరిగితే పొలంలోని నీటిని పిల్ల కాలువల ద్వారా బయటకు పంపించి చేను పైన ప్రోపికొనజోల్ 1 మి లీ. లేదా హెక్సాకొనజోల్ .2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కోత తరువాత కల్లం పైన ఆరబెట్టిన మొక్కజొన్న కండెలు తడిస్తే :**

- వీలైనంత వరకు నీటిలో తడవకుండా చూడాలి . తడి కండెల పైన తార్ పౌలిన్ కప్పకూడదు, గాలి బాగ తగిలేల నీడలో ఆరబెట్టుకోవాలి.
- అవసరాన్ని బట్టి కండెల పైన5 శాతం మెత్తటి ఉప్పును తడిచిన కండెలు పైన పలుచగా చల్లి కింద మీద బాగా కలపడం వల్ల మొలక రాకుండా కొంత వరకు నివారించవచ్చు.
- తడికండెలను కుప్పగా పోయకుండా గచ్చు పై పలుచగా పేర్చి బాగా ఆరబెట్టి సాధ్యమైనంత త్వరగా నూర్పిడి చేపట్టాలి.
- వర్షాలు తగ్గిన తరువాత కండెలను ఎండబెట్టి నూర్పిడి చేయాలి.



DIRECTOR OF RESEARCH
ANGR Agricultural University
Administrative Office, Lam
GUNTUR-522 034, A.P.